819) ముఖారి

ప॥ చీచీ నరుల దేటి జీవనము । కాచుకొని హరి నీవే కరుణింతు గాకా ॥

చ॥ అడవిలో మృగజాతియైనా గావచ్చు గాక । వడి నితరుల గొలువగ వచ్చునా ।
వుడివోని పక్షియై వుండనైనా వచ్చు గాక । విడువ కెవ్వరినైనా వెడవచ్చునా ॥

చ॥ పసరమై వెతలేని పాటువడవచ్చు గాక । కసటు వొనరుల బొగడవచ్చునా ।
వుసురు మానై పుట్టివుండనైనావచ్చు గాక । దెసల నెక్కడనైనా దిరుగవచ్చునా ॥

చ॥ యెమ్మెల పుణ్యాలు సేసి యిల నేలవచ్చు గాక । కమ్మి హరిదాసుడు గావచ్చునా ।
నెమ్మది శ్రీవేంకటేశ నీ చిత్తమె కాని । దొమ్ముల కర్మము లివి తోయవచ్చునా ॥